సుందరనోడి వెంకటేశ్వరరావు

నిజం..! నాకు చచ్చిపోవాలనుంది

పచ్చని పకృతిలా ముస్తాబు చేసి, నన్నొక సంపూర్ణమైన వ్యక్తిగా తీర్చి దిద్ది, జాగ్రత్తగా పరీక్షించి, మరో తొంభై తొమ్మండుగురు నాలాంటి వాళ్ళతో కలిపి విడుదలకు ఆర్డర్ జారీ చేసారు జైలునుండి విడుదల అయిన ఖైదీలా నా మనసుప్పొంగి పోయింది ఒక్క క్షణం స్వేచ్ఛా వాయువుల్ని గుండెల నిండా పీల్చాను కానీ తృప్తి కల్గలేదు వీళ్ళందరిని వదిలి ఒంటరిగా దేశ మంతా చక్కర్లుకొట్టాలని, నాకాళ్ళ మీద నేనునిలబడి స్వేచ్ఛా వాయు వుల్ని పీల్చాలని ఉంది నాకు తెలుసు-అతి త్వరలో ఈబంధాలను త్రెంచుకొని స్వేచ్ఛా వాయుతరంగా లను ఆస్వాదిస్తానని

* * *

"టోకన్ నంబరు సెవన్" చెక్కుని చెక్ చేస్తూ గట్టిగా అరి

చాడు పెమెంట్స్ కౌంటర్స్ లోని క్లర్క్

"ఇదిగో నండీ" అని జేబులో నున్న టోకెన్ తీసి అందించారు కోటేశ్వరరావుగారు

"అమౌంట్ ఎంతసార్?" క్లర్క్ ప్రశ్న

"టెన్‌థవుసండ్"

"ఏమివ్వ మంటారు"

"వందలివ్వండి"

"లేవు సార్! పదులుగాని, ఇర వైలుగాని తీసుకోండి" అని కాష్ తీయడానికి ఉపక్రమించాడు క్లర్క్

"ఎలాగైనా చూడండి ఒక్క సెక్షన్ చాలా దూరంగా తీసుకు వెళ్ళాలి బాగ్ కూడా తీసుకు రాలేదు" కోటేశ్వరావుగారి అభ్యర్థన

"ప్చ్... కౌంటర్‌లో లేవుసార్ సాంబశివరావుగార్ని అడిగిచూడండి"

క్రొత్త వందరూపాయల కట్ట కోటేశ్వరావుగారి చేతికి వచ్చేటప్పటికి పది నిమిషాలు పట్టింది ఆయన జాగ్రత్తగా లెక్కబెట్టుకుని, మొలకు చుట్టుకున్న బెల్టులాంటి గుడ్డ గోతం లోపలికి నెట్టి, తిరిగి భద్రంగా మొలకు బిగించి కట్టారు

* * *

"నమస్కారం సార్" రెండు చేతులు జోడించి కోటేశ్వరావుగారిని పరిశీలిస్తూ నిలబడ్డారు ముకుందం గారు

"రండి పంతులుగారూ అలా కూర్చోండి" అని చదువుతున్న పేపరును ప్రక్కన పెట్టి కుర్చీ చూపించారు కోటేశ్వరావుగారు.

ముకుందం గారికి టీచరుగా ఇరవైఅయిదేళ్ళ సర్వీసు ఉంది మధ్యతరగతి వ్యవస్థ మీద రిసెర్చ్ చేసిన ఇరవై మూడేళ్ళ కూతురు ఉంది. డిగ్రీ చేత బట్టుకుని తన కాళ్ళకు బలపాలు కట్టుకుని వాళ్ళ కాళ్ళూ, వీళ్ళ కాళ్ళూ పట్టుకొన డానికి తిరుగుతున్న ఉద్యోగం లేని ఇరవై అయిదేళ్ళ కొడుకున్నాడు ఊహా లోకంలో తను కట్టుకున్న ఆశాసౌధాలు పూర్తిగా కూలి పోయా యని తెలిసి ఈ వాస్తవ జగత్తు మీద జుగుప్స నిండిన నిరుద్యోగి అయిన ఇరవైఏడేండ్లకొడుకు ఉండే వాడు స్వర్గంనుండిఇంటర్‌వ్యూ లేని ఉద్యోగానికి అప్పాయింట్‌మెంట్ ఆర్డర్ అందుకుని జాయిన్‌కావడానికి అర్జంట్‌గా వెళ్ళి.... పోయాడు! ఇక మిగిలింది - తాతలనాటి ఇల్లు దాని వయసు వంద సంవత్సరాలు.. సృష్టిలో ఏది మాత్రం శాశ్వతం?!

"అబ్బాయి రాలేదా?" ప్రశ్నించారు కోటేశ్వరావుగారు

"వస్తాడండి. డాక్యుమెంట్స్ తీసుకురమ్మని పంపాను .. అదిగో మాటల్లోనే వచ్చాడు"

"ఇవిగో నాన్నా డాక్యుమెంట్స్"

"ఆఁ. వారికివ్వు"

కోటేశ్వరావుగారు సావధానంగా చదువుకుని—

"ఆఁ. ఇదిగోనండీ! ఈస్టాంప్ మీద కాస్త పైన మీరు, క్రింద

అబ్బాయి సంతకం పెట్టండి"

తండ్రి సంతకము పెట్టినతర్వాత కొడుకు సంతకము పెడుతూ పరిశీలించాడు అది ప్రింటెడ్ ప్రామిసరీ నోటు, అందులో డేట్, అమౌంట్ ఖాళీగ వదిలివేయబడిఉన్నాయి,

"ఏమండీ, ఈఖాళీలు ఫిలప్ చేయమంటారా?" అడిగాడు అబ్బాయి,

"ఎందుకుబాబూ, మాట మీద నమ్మకంముండాలిగాని డబ్బుదే ముంది వెధవడబ్బు ఈ రోజు వస్తుంది, రేపు పోతుంది"

వంచిన తల ఎత్తకుండా సంతకం పెట్టి, నోటుకోటేశ్వర్రావుగారిచేతుల్లో పెట్టాడు అబ్బాయి డాక్యుమెంట్స్, ప్రామిసరి నోటు ఒక కవరులో పెట్టి, కవరు బీరువాలో పెట్టి, కట్టు తీసుకు వచ్చి ముకుందంగారి చేతి కందిస్తూ—

"లెక్కబెట్టుకోండి" అన్నారు కోటేశ్వర్రావుగారు

"ఎందుకు సార్ బ్యాంకు కట్టేగద"

"అబ్బే బ్యాంకు ఐనా, బంకు అయినా లెక్కబెట్టుకోవల్సిందే"

♦ ♦ ♦ ♦

"అయ్యా, ముకుందంగార్కు లాంఛనాలు ముందే ఇస్తామన్నారు పెళ్ళి ఇకవారం కూడా లేదు నిప్పు తొక్కిన కోతిలా గంతులేస్తున్నారు మీ వియ్యంకుడుగారు" మధ్యవర్తి ముఖం విసుగ్గా పెట్టి పారం అప్పచెప్పాడు.

"మరో విధంగా అనుకోవద్దని బావగారికి చెప్పండి, ఈ నాలుగు

రోజులు ఆ ప్రయత్నం మీద నే ఉన్నాను ఇందాకనే అందింది" అని ఫెళఫెళలాడే నోట్లకట్ట తెచ్చి మధ్యవర్తి చేతిలో పెట్టారు ముకుందంగారు,

♦ ♦ ♦

"అబ్బా" అని భుజం మీద కండువా సోఫామీద వేసి, సోఫాలో చతికిల బడ్డాడు మధ్యవర్తి

"ఏమిటి బావగారు బాగా అలసిపోయినట్లున్నారు కాస్తమంచి తీర్థం తెప్పించమంటారా?" నవ్వుతూ ప్రశ్నించారు పెండ్లికొడుకు తండ్రిగారు

"ఏం అలసిపోవడం బావగారూ నానెత్తిన పెద్దబాధ్యత పెట్టారుగదా! అది దింపుకునేటప్పటికి నిజంగానే అలసిపోయాను అని జేబులోనినోట్ల కట్ట తీసి ఆయన చేతిలో పెట్టాడు మధ్యవర్తి "సుందరం సుందరం" అని గావుకేకపెట్టారు పెండ్లికొడుకు తండ్రిగారు

"అ " అని పరిగెత్తుకుని వచ్చాడు పెండ్లికొడుకు

"ఇదిగో చమన్‌లాల్ దగ్గర ఏదో స్మగుల్డ్ ఎలక్ట్రానిక్‌వాచ్ కొనుక్కుంటానన్నావు గదా" అని పిన్ విప్పి ఎనిమిది నోట్లు లెక్కబెట్టి ఇచ్చారు

పెండ్లికొడుకు ముఖం సెర్చిలైట్‌లా వెలిగింది

* * *

నరాలు జివ్వున లాగేస్తున్నాయి నరసింహానికి సందెచీకట్లు ముసురుకుని చాలాసేపు అయిన కారణంగా ఈగలు రెస్టు తీసుకుని దోమలు డ్యూటీకి వచ్చేశాయి మందుకిటైము అయిపోయింది, అంకెకుకూడాటైము అయిపోతోంది, 'ఈరోజు సెవెన్‌టూ గ్యారంటీ అట....ధియరిస్ట్ లక్ష్మణ రావుగారు చెప్పారు ఆయన నెల కొకసారైనా తనకు బ్రాకెట్ కొట్టిస్తున్నారు, చేతిలో పైసలు లేవు '72' సెవెంటీ ఎమ్ ఎమ్‌లో కన్పిస్తోంది, కీళ్లు పట్లుతప్పుతున్నట్లున్నాయి ఏం చేయాలి? కాలు కాలిన పిల్లిలా ఇల్లంతాతిరుగుతున్నాడు, బ్రహ్మాండమైన ఐడియా వచ్చింది కాంతం ప్రక్కవీధిలో పేరంటానికి వెళ్ళింది ఇంటిలో మిగిలివున్న నాలుగు స్టీలు కంచాలు సంచిలోపెట్టుకుని తలుపు గొళ్ళెంపెట్టి చమన్‌లాల్ దగ్గరకు బయల్దేరాడు, 72 తల్చుకుంటూ

* * *

"ఒరేయ్ నాగులూ" కొట్లో కుర్రవాడిని పిలిచాడు సారాకొట్టు వీరాస్వామి

"అయ్" అని సిపాయిలాఅటెన్‌షన్‌గా నిలబడ్డాడు నాగులు

"ఆ నరసిమ్మంగారిచ్చిన వంద నోటట్టుకెళ్లి శేరుదగ్గరమొన్నతాకట్టుపెట్టిన సైకిల్ పట్టుకొచ్చేయ్"

* * *

"ఈ మందులు వెంటనే కొనండి లేకపోతే ప్రాణాపాయం" కన్నీరు మున్నీరుగా ఏడుస్తున్న కాంతానికి డాక్టరు మాటలు ఉరుముల్లా వినిపించి, మెదడులో మెరపుల్లా మెరి

తూర్పు ఎరుపెక్కింది

ఆకలి, చీకటి చేస్తున్న
అమానుష కృత్యాలను చూసి
ఆకాశం ఆగ్రహించింది

కులము మతము సృష్టిస్తున్న
క్రూర మారణ హోమాన్నిచూసి
కడలి గర్జించింది

ధనవంతులు, బలవంతులు
చేస్తున్న
దోపిడీ దౌర్జన్యాలను చూసి
తూర్పు ఎరుపెక్కింది

— జి వీరన్న

సాయి. ఆమె హృదయంలో పిడుగులు పడ్డాయి–స్థంభించి పోయింది

"అవునమ్మా ఈమందులుహాస్పటల్‌లోలేవు వెంటనేకావాలి ప్రస్తుతం ఒక వంద రూపాయలుంటే చాలు" ప్రక్కనున్న గంగిగోవు పలికింది

త్రాగి స్పృహ తప్పి పడిపోయిన భర్తను రిక్షాలో తీసుకు రావడానికే ఇల్లంతా వెతికి ప్రోగు చేసిన చిల్లర డబ్బులు ఉయోగించిన కాంతం ఒక్కసారి వందరూపాయిలు ఎలా సంపాదించాలి? అనే ప్రశ్నతో సతమతమై, వడివడిగా ప్రక్క వీధిలో నున్న చమన్‌లాల్ దుకాణంలో తనకు మిగిలిన తాలిబొట్టును ఇచ్చింది

* * *

"మీరు ఆ మందులు ఏ షాపులో కొన్నారు?" ఒక రోజు అనంతరం స్పృహ లోనికి వచ్చిన కాంతాన్ని ప్రశ్నించాడు ఇన్‌స్పెక్టర్

"ఇక అంతా అయిపోయిందిగా ఏ షాప్ అయితేనేం? పోయిన ప్రాణంతిరిగి రాదుగదా"శూన్యంలోకి చూస్తూ ఉదాసీనంగా పలికింది కాంతం

"అలా అనకండి కల్తీ మందులు అమ్మడం దేశద్రోహం ఈరోజు మీ పసుపు కుంకుమలు మీకు దూరమయ్యాయి మరొకరికీ అలా కాకుండా చూడడమే మా బాధ్యత" సౌమ్యంగా విప్పి చెప్పాడు ఇన్‌స్పెక్టర్.

ఆలోచించిన కాంతానికి 'ఇన్‌స్పెక్టర్ చెప్పింది నిజం' అని, అనిపించింది వివరాలు చెప్పింది ఇన్‌స్పెక్టరు నోట్ చేసుకున్నాడు

* * *

ఈ సరికి మీరు ఊహించుకునే

తన్మయ చిన్మయత్వం

అపేక్షల కామూలాగ్ర తీరం
సాపేక్షమైన యుగంలో సారం,
కాల మానంలో అది సంసారం.
నీకు నాకు నడుమ అవధుల్లేని
పరిమితత్వమే విశ్వత్వమన్న
గణిత భౌతికశాస్త్ర సత్వం
ఐన్‌స్టైయిన్ లౌకిక జ్ఞానతత్వం
ఐక్యబావాధ్యాత్మికత్వం

— పి. ప్రేమలత

ఉంటారు అవును ఒక్క నాతో పని జరగదని తెలిసిన మెడికల్ షాపు ఓనర్ నాకు మరో తొమ్మిది మందిని జతచేసి ఇనస్పెక్టర్‌కు సమర్పించాడు అంతులేని నాఎడారియాత్రకు ముగింపు ఎప్పుడో! మూడు రోజుల అనుభవాలతోనే అలసిపోయాను ఈ మూడురోజులలోనే నాకీప్రపంచమంటే అసహ్యం వేసింది. నన్ను సృష్టించిన ఈ మానవులే ఈ జీవకోటిలో అత్యంత అల్పులని తెలుసుకున్నాను నన్నుగురించి న్యాయాన్ని అనుక్షణం విడనాడుతున్న ఈ అల్పులు అంటే చెప్పలేని ద్వేషం కల్గుతోంది కాని నేనేంచేయగలను? నాకు చచ్చిపోయే అధికారం, స్వేచ్ఛా, స్వాతంత్ర్యం ఉంటే వెంటనే ఆత్మహత్య చేసుకుందును నిజం.. నాకు చచ్చిపోవాలని వుంది!

Edited & Published by V. Leelavathy Raghavaiah, at 17B Rajaram Colony Kodambakkam, Madras-600024 & Printed by D. Hanumantha Rao at Kranti Press, 12 Francis Joseph Street, Madrass-600001.